ప్రజాశక్తి
గురువారం 22 ఆగస్టు 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : ఫిట్‌నెస్ లేని బస్సులు, పన్ను చెల్లించని, డ్రైవింగ్ లైసెన్స్ లేని విద్యాసంస్థల వాహనాలపై రవాణా శాఖ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. కండిషన్స్ లేని నాలుగు విద్యాసంస్థల వాహనాలను సీజ్ చేశారు. 1, 50000 రూపాయలు అపరాధ రుసుము వసూళ్లు చేశారు. ఉప రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు మోటార్ వాహన తనిఖీ అధికారులు గోపి నాయక్, రాంబాబు, స్వప్నిల్ రెడ్డి, పూర్ణచంద్రరావు, విజ్ఞేశ్వర లాల్ బుధవారం నెల్లూరు నగరంలోని ముత్తుకూరు సెంటర్, అయ్యప్ప గుడి సెంటర్, మరియు నవాబు పేటలో వాహనాలు తనిఖీ చేశారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

రీసర్వే భూములకు 'అడంగల్' లాక్..!

- ఆన్‌లైన్‌లో కనిపించని 1-బి, అడంగల్
- ధ్రువీకరణ పత్రాల కోసం రైతుల అవస్థలు
- రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్న బ్యాంకర్లు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియ రైతులను గురిచేస్తోంది. ఆన్‌లైన్‌లో అడంగల్ సైట్ లాక్ కావడంతో డిజిటల్ సంతకంతో కూడిన సర్టిఫికెట్లు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. వలేటివారిపాలెం మండలంలోని నూకవరం, బడేవారిపాలెం, కాకుటూరు, శింగమ నేనిపల్లె, నలదలపూరు, కళ్లవళ్ల, కొండారెడ్డి పాలెం, పోకూరు, కూనిపాలెం, పోలినేనిపాలెం, జమీన్ అప్పలపాడు. కొండస ముద్రం తదితర గ్రామాల్లో భూముల రీసర్వే జరిగింది. ఆయా గ్రామాలలో వన్ బి అడంగల్ సైట్ లాక్ పడిందని, అందువల్ల ధ్రువీకరణ పత్రాలు రావడంలేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్న బ్యాంకర్లు

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంటలు సాగు చేయడానికి రుణాలు కోసం బ్యాంకులు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో విధిగా 1-బీ, అడంగల్ ఇవ్వాలని, నిబంధనలు విధిస్తుండడంతో రైతులు ఏమి చేయాలో తెలియక తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.



ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి
అబ్దుల్ అమీర్, తహశీల్దార్

వలేటివారిపాలెం భూముల రీసర్వే జరగడంతో ప్రభుత్వం వెబ్‌సైట్లో 1-బీ, అడంగల్ లాక్ పడిందని, రైతులు కూడా తమ దృష్టికి తీసుకొస్తున్నారని తహశీల్దార్ అబ్దుల్ అమీర్ తెలిపారు. ప్రభుత్వం విషయంపై నిర్ణయం తీసుకోవాలని చెప్పారు.

ప్రాజెక్టులపై మాజీ సిఎం నిర్లక్ష్యం

- త్వరలో 'సోమశిల' అభివృద్ధి పనులు ప్రారంభం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి నీటిపారుదల శాఖపై సరైన అవగాహన లేనికారణంగా రాష్ట్రంలోని జలాశయాల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన నగరంలోని సంతపేటలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలలు పూర్తి కాకముందే జిల్లాలోని సోమశిల జలాశయం భద్రతపై సిఎం దృష్టిసారించడం సంతోషకరమన్నారు. అందులో భాగంగానే ఆ జలాశయాన్ని సిఎం చంద్రబాబు నాయుడు ఆకస్మికంగా పరిశీలించారన్నారు. త్వరలో శరవేగంగా సోమశిల జలాశయ మరమ్మతుల పనులు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం జలాశయాన్ని గతపాలకులు పట్టించుకోకవపోవడంతో కాపర్ డ్యాం కొట్టుకుపోయిందన్నారు. పునర్నిర్మాణానికి రూ. కోట్లు అవసరమవుతునా్నయన్నారు. వైసిపి అధికారంలో ఉన్న రోజుల్లో పట్టిసీమ నుంచి జలాలను తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి.. నీటిని రాయలసీమకు పూర్తిగా అందించిన దాఖలాలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం చేతకాని తనం వల్ల భారీగా వరదలు వచ్చి నీరు సముద్రంలోకి వృథాగా పోయిందే తప్ప రాయలసీమ, నెల్లూరు జిల్లా ప్రజల దాహార్తిని ..రైతుల అవసరాలను తీర్చలేదన్నారు. అనన్మయ్య డ్యామ్ తెగిపోవడంతో ఆ నీరంతా సోమశిలకు వచ్చి చేరిందని, ఆసమయంలో భారీగా నీరు విడుదల చేయడంతో అప్రాన్ దెబ్బతిందన్నారు. గత మూడేళ్లుగా సోమశిల జలాశయానికి మరమ్మతులు చేయాలని చెబుతూనే ఉన్నానని, అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఆదిశగా ప్రయత్నం చేసిన దాఖలాలు లేవన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దెబ్బతిన్న ప్రాజెక్టు మరమ్మత్తు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోమశిల నుంచి కండలేరుకు నీరు అందించే హెడ్ రెగ్యులేటర్ మరమ్మత్తుల కోసం రూ.5 కోట్లను మంజూరు చేసారన్నారు. క్రస్టు గేట్ల తోపాటు ఇతర మరమ్మతులకు నిధులను విడుదల చేస్తామని చెప్పారు. కండలేరులో నీరు లేకపోవడంతో సోమశిల నుంచి 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. జగన్ చేసిన నష్టాలను ఒక్కొక్కటిగా పూడ్చుకుంటూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా సిఎం చంద్రబాబు ఎంతో కషి చేస్తున్నారన్నారు. ఆయన విజన్ ఉన్న నాయకుడు అని కొనియాడారు.

ప్రాజెక్టుల పేర్లు తొలగింపు సబబే..

నెల్లూరు, సంగం బ్యారేజీలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తొలగించడం సమంజసమేనని మంత్రి 'ఆనం' అభిప్రాయపడ్డారు. వైసిపి ప్రభుత్వ పాలనలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరుతో ఉన్న హెల్త్ యూనివర్శిటీ పేరును వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటిగా పేరు మార్చడం తప్పుకాదా.. అని ప్రశ్నించారు. అన్నమయ్య విగ్రహాన్ని తొలగించి వైఎస్ఆర్ విగ్రహం ప్రతిష్టించడం తప్పుకాదా.. అప్పుడు లేని నీతి ఇప్పుడు పుట్టుకొచ్చిందా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్, కావలి ఎంఎల్ఎలుకోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో అక్రమాలు

తోటపల్లిగూడూరు: వలసలు నివారించి నిరుపేదలకు ఉపాధి పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నాటి యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే పథకం అమలులో అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఫలితంగా ఆ చట్టం ఉద్దేశ్యం, లక్ష్యం నెరవేరడం లేదు. తోటపల్లి గూడూరు పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనుల్లో నివ్వెరపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీలో, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ప్రయివేట్, ప్రభుత్వ సెక్టార్లలో ఉద్యోగాలు చేసే వారు, స్కూల్, కళాశాలల్లో చదివే విద్యార్థులు, చివరికి మరణించినవారి పేర్లు మీద మస్టర్ బుక్ లో హాజరు వేస్తుండటం విడ్డూరంగా ఉంది. పనులు చేయకుండానే బోగస్ మస్టర్లతో ఉపాధి నిధులు దోచుకొంటున్నారు. నిరే పేదలకు ఉపాధి పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం కాస్త అక్రమార్కులకు ఉపాధి వనరుగా మారడం విడ్డూరంగా ఉంది. "తిలా పాపం తలా పిడికెడు" అన్న చందంగా పేదలకు ఉపాధిని కల్పించే ఈ పథకాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి సీనియర్ మేట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు దోచుకుంటున్నట్లు తెలుస్తోంది. మండలంలోని 22 గ్రామ పంచాయితీలు ఉండగా, కేవలం రెండు మూడు గ్రామ పంచాయితీలు మినహా అన్ని గ్రామాల్లో ఈ అవినీతి అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా కలెక్టరు స్పందించి ఉపాధి హామీ పథకంలోని అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని తోటపల్లిగూడూరు గ్రామ పంచాయితీ ప్రజలు కోరుతున్నారు.



అవినీతికి అవకాశం లేదు :ఎపిఓ

ఉపాధి హామీ పథకంలో వస్తున్న అవినీతి ఆరోపణలపై ఎపిఒ అచ్చయ్య వివరణ ఇచ్చారు. ఎటువంటి అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా ఉపాధి హామీ పథకం పక్కాగా అమలవుతుందన్నారు.పథకం అమలులో అవి నీతి అక్రమాలు జరుగుతున్నాయంటూ వస్తున్న ఆరోపణలను ఎపిఒ అచ్చయ్య ఖండించారు.



వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలి : సిఐటియు

తోటపల్లిగూడూరు : దేశ వ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టాన్ని చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం హత్య చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు నరుకూరు సెంటర్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, సిఐటియు మండల గౌరవ అధ్యక్షుడు వేగూరు వెంకయ మాట్లాడారు. డాక్టర్ జివి సునంద లక్ష్మి, డాక్టర్ తాత సుబ్బా రావు, అంగన్వాడి ఇందుకూరుపేట ప్రాజెక్టు కార్యదర్శి మస్తానమ్మ, జానా కవిత ఆశా వర్కర్స్ యూనియన్ కోసూరు విజయలక్ష్మి, రోడ్డు మార్చిన వ్యాపారస్తులు జయమ్మ, తులసమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాశిన పరుశు రామయ్య, ఆరణి గోపి, శివ, గూడ్స్ షెడ్ ముఠా వర్కర్స్ అన్నాబత్తిన శీనయ్య నాసిన గోపి, రాధయ్య ఉన్నారు.

ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల ఆస్తులు, భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలనికలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో జిల్లాస్థాయి దేవాదాయశాఖ భూముల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఆలయాల పరిధిలో అన్యాక్రాంతమైన ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆత్మకూరులోని కొలగాని రామయ్య చౌల్ట్రీ భూముల ఆక్రమణ, దుకాణాల తొలగింపుపై దష్టి సారించాలన్నారు. తొలుత దుకాణాలను తొలగించాలని సూచించారు. పేదలు ఆక్రమించి వుంటే వారికి ప్రత్యామ్నయంగా ప్రభుత్వ స్థలాలను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఎఎస్పీ సౌజన్య, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ జె.శ్రీనివాసరావు, డిపిఒ సుస్మిత, ఆత్మకూరు ఆర్డీవో మధులత, కావలి ఆర్‌డిఒ శీనానాయక్ ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

యానాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కందుకూరు : నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు లేని యానాదులను గుర్తించి వారికి స్థలాలు ఇవ్వాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే ఇంటూరి సమస్య విన్న తర్వాత ఎన్‌డి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని తప్పకుండా యానాదులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని తెలిపారు. ఎంఎల్ఎను కలిసినవారిలో ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు చేవూరి దుర్గాప్రసాద్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కోమరగిరి మాల్యాద్రి, ఉపాధ్యక్షులు యాటగిరి ప్రసాదరావు, జిల్లా మహిళా అధ్యక్షులు మల్లవరపు సీత, చలంచర్ల పద్మ ఉన్నారు.



ఎంఎల్ఎ ఇంటూరికి వినతిపత్రం అందజేస్తున్న యానాదులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణ మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షులు మాల్యాద్రి ఇటీవలే మరణించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ మాజీ అధ్యక్షులు కె. రమేష్, భాస్కర్, కందుకూరు పట్టణ మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు దండే రమేష్, శివరామ్ మాల్యాద్రి కుటుంబ సభ్యులను కలిసి 22,000 రూపాయలను అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి- కందుకూరు : సేవా సదన్ రాష్ట్ర సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి మాల్యాద్రి బుధవారం కందుకూరు సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య కు రూ 6, 000 నగదును కేరళ వరద బాధితుల సహాయార్థం అందజేశారు. సేవా సదన్ సోషల్ మీడియా అధ్యక్షులు కట్ట యేసు నాదం, ఉపాధ్యక్షులు సులోచన, ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుల సహకారంతో నగదును అందజేశారు. సేవా సదన్ బాధ్యులుతోపాటు సిపిఐ నియో జకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, సామాజికవేత్త, బి. వెంకటేశ్వర్లు, జాలయ్య ఏఐటిసి నియోజకవర్గం, కార్యదర్శి ఆనంద్, మురళి, లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్ ఉన్నార.

మంత్రి లోకేష్‌ను కలిసిన మోషే

ప్రజాశక్తి-కందుకూరు : మంత్రి నారా లోకేష్ బాబును ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో భాగంగా బుధవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ప్రభుత్వ నామినేటెడ్ , పార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలని కోరుతూ లోకేష్ బాబుకి వినతిపత్రం అందజేసినట్లు మోషే తెలిపారు. లోకేష్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



ఎంఇఒకు వినతి

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కసం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలని మండలం విద్యా శాఖాధికారి– 2 శివకుమార్‌కు ఉపాధ్యాయ సంఘాలు వినత పత్రం అందజేశాయి. ఉపాధ్యాయుల సర్వీసులకు సంబంధించిన విషయాలు, డిప్యూటేషన్సు, సెలవలు తదిత సమస్యలు ఉన్నాయ తెలిపారు. బిటిఎ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు మండల అధ్యక్ష కార్యదర్శులు మాధవరావు, వెంకట్రావు, ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి చాట్ల ప్రదీప్ ఉన్నారు.

వర్గీకరణను అమలు చేయాలి : ఎంఆర్‌పిఎస్

నెల్లూరు : వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని దీనిపై వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిపై రాజద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ డిమాండ్ చేశారు. నగరంలోని అంబేద్కర్ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు అవుతున్న మాదిగలు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా వెనకబడి ఉన్నారన్నారు. తమకు అనుకూలంగా వర్గీకరణ చేయాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెబితే కొన్ని సంఘాలు తమకు వ్యతిరేకంగా పోరాటం చేయడం తగదన్నారు.. సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షులు కోటేశ్వరరావు, ఆనందరావు, కన్యకేశ్వరరావు, తాటి పర్తి రఘు ఉన్నారు.

ప్రతి గ్రామంలో ఒకే రోజు గ్రామసభలు నిర్వహించాలి

కూలీలకు 200 పని దినాలు కల్పించాలి - ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించే విధంగా తీర్మానాలు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టాల్సిన పనులు, కూలీల పని దినాలపై ఈనెల 23వ తేదీన శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంచాయతీల్లో చేయాల్సిన పనులు, కూలీలకు పని దినాలు కల్పించే విషయంపై తీర్మానం చేయాలని గ్రామ సభలు నిర్వహించబోతుందన్నారు. ఈ గ్రామ శుభలలో ప్రభుత్వం 46 పనులను గుర్తించిందని, 13 పనులకి తీర్మానం చేయాలని భావించిందన్నారు. అయితే ఆ పనుల్లో ప్రధానంగా వ్యవసాయ కూలీలకు పని దినాలు 150 వచ్చే విధంగా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యకులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు, ఉపాధ్యకులు బట్ట పెద్దబ్బయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

తాగునీటి నాణ్యతపై పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను ప్రతిరోజూ క్రమంతప్పకుండా పరిశీలించి శుద్ధి జలాలను అందించాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. వివిధ విభాగాల పనితీరు పర్యవేక్షణలో భాగంగా బుధవారం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి జరుగుతున్న తాగునీటి సరఫరాను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ట్యాంకులోని వివిధ విభాగాల్లో జరుగుతున్న నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలించి వివిధ యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్యాంకునుంచి సరఫరా అవుతున్న తాగునీటి నమూనాల నాణ్యతను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ విభాగం హెల్త్ ఆఫీసరు డాక్టర్.చైతన్య, ఏ.డి.హారికల్చర్ ప్రదీప్ కుమార్,డి.ఈ ప్రసాద్, రెవెన్యూఅధికారులు ,సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-గుడ్లూరు : ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న మైలురాయిను ఢీకొట్టడంతో వాహన చోదకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుళ్ళ పాలెం దగ్గర బుధవారం జరిగింది. ప్రసాదు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై గుడ్లూరు వస్తుండగా రోడ్డు పక్కన ఉన్న మైలురాయికి అదుపుతప్పి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. 108 అంబులెన్స్ ద్వారా కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ బంద్

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్‌సి వర్గీకరణ చేయొద్దు అని మాలమహానాడు వర్కింగ్ ప్రసిడెంట్ స్వర్ణావెంకయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన భారత్ బంద్‌లో నగరంలోనిఆర్‌టిసి బస్టాండ్ ఎదుట మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వర్ణా వెంకయ్య మాట్లాడారు. తాము నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి బిఎస్‌పి మద్దతు ఇస్తుందన్నారు. వర్గీకరణను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్ర సీనియర్ దళిత నాయకుడు ఏసునాయుడు, జిల్లా అధ్యక్షులు వాదనాల వెంకటరమణ, బల్లి వెంకయ్యలు పాల్గొన్నారు. ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ బంద్ జరగుతున్న నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు బుధవారం రోజే సెలవు ప్రకటించాయి.

ఉలవపాడు : ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చాకిచర్ల అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాకిచర్ల ,పెద్ద పట్టపు పాలెం గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలను మూసివేయించారు.శ్రీశ్రీ నగర్ చాకిచర్ల, గ్రామస్తులు పెద్ద పట్టపుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆందోళనకారులు ప్రధానోపాధ్యాయు సలీం భాషా కు వినతి పత్రం అందజేశారు.



ఉలవపాడులో..

కందుకూరు : ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం కందుకూరు పట్టణంలో మాల మహానాడు ,ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సంయుక్త నేతత్వంలో కందుకూరు పట్టణ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మానవహారంగా నిలబడి నిరసన తెలిపారు. వాహన రాకపోకలను అడ్డుకున్నారు. చనమాల వెంకటేశ్వర్లు, చనమాల శ్రీధర్, పాలేటికోటి మాట్లాడారు. తొలుత వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళఅ అర్పించారు. పలువురు మాల మహానాడు నాయకులు బొట్లగుంట శ్రీను, నల్లపు చంద్ర శేఖర్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అనే కార్యక్రమం వలేటివారిపాలెం మండలంలోని శాఖవరం గ్రామంలో జరిగింది. శాస్త్రవేత్త, ప్రసాద్ బాబు, ఇతర శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాఖవరం గ్రామంలో 200 మునగ మొక్కను రైతులు, మహిళలు, విద్యార్థులకు అందజేసి వాటిని నాటించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ నీహారిక, డా. జ్యోతి, మయాంక్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్టు


ప్రజాశక్తి-నెల్లూరు : ఇటీవల భక్తవత్సలనగర్ రైల్వే గేటు సమీపంలో హత్యకు గురైన మన్నేపల్లి వేణు (బేల్దారి) కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు వేదాయపాళెం పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి టి.వి.సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆ హత్యకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. పాతకక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగిందన్నారు. ఈ కేసులో ఇంగిలాల మహేష్, ఉమ్మారెడ్డిగుంట ప్రాంతానికి చెందిన పెనగలూరు ప్రవీణ్,అనగుంట ప్రాంతానికి చెందిన షేక్ ముదసీర్ అహ్మద్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆ ముగ్గురి నిందితులకు పాత గొడవలు ఉన్నాయన్నారు. వేణు కక్ష పెంచుకుని చంపాలని ఆలోచన చేశారన్నారు. ఆ క్రమంలో బివి నగర్ వినాయక గుడి దగ్గరలో ఉన్న రాజశేఖర్ కు చెందిన కూల్ డ్రింక్ షాపు సమీపంలో కాపు కాచీ, వేణు ను విచక్షణ రహితముగా కత్తులతో పొడిచి చంపారన్నారు. మృతుడి మేనమామ రమేష్ వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టగా విచారించి నిందితులను అరెస్టు చేసినట్లు టివి సుబ్బారావు తెలిపారు.



హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

సిడిపిఒ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి కావస్తుందని, అభివృద్ధి.. సంక్షేమాన్ని ఏకకాలంలో అమలు చేసి చూపించగల సత్తా ఉన్న ఏకైక సిఎం నారాచంద్రబాబునాయుడు అని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రూరల్ నియోజకవర్గ పరిధిలో జెడ్పీ ప్రాంగణంలో సి.డి.పిఒ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చి మూడు నెలలకే రూరల్లో అభివద్ధి పనులు ఒక జాతరను తలపిస్తున్నాయన్నారు. ఎపి జీవనాడి పోలవరం ప్రాజెక్టను పరుగులు తీయించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. ఆంధ్రుల ఏకైక రాజధాని అమరావతిని అద్భుతంగా తీర్చి దిద్దేదానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అడుగులు వేస్తున్నారన్నారు. మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడి ,క్లస్టర్ ఇంచార్జీ ఊరందూరు సురేంద్ర బాబు, అబ్దుల్ రసూల్, చెంగల్ పట్టు శేఖర్, పూడి ఆనంద్, శశిధర్, మునీర్ బాషా, నందిపాటి శ్యామ్, కుమార్ హరి కుమార్, నుత్తు సింహాచలం, గజరా నరేష్, అబూబకర్, ఇజ్రాయెల్, బండి రమేష్, చల్లా భాస్కర్, చేవూరి మారుతి, సుభాష్, గోపి, ఫిరోజ్, వెంకటేశ్వర్లు, మనోహర్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి


వరి పంట పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రైతులు తాము పండించిన ధాన్యాన్ని బయటి మార్కెట్లో అమ్ముకోవాలని వ్యవసాయ శాఖ ఎడిఎ రాజ్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన మండల వ్యవసా యాధికారి వివి శిరీష రాణి పర్య వేక్షణలో మండలంలోని ముంగలదొరువు గ్రామంలో వరి పొలల్లో పంటలను పరిశీలించారు. ఎడిఎ రాజ్ కుమార్ ధాన్యం ధరల గురించి అ డి గి తెలు సుకున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఎక్కువగా కెఎన్ఎం 1638, ఎన్ఎల్ఆర్ 34449, ఎంటీయు 1010, కొ న్ని ప్రాంతాలలో ఏరియాలో కెఎన్ఎం 733 రకాలను రై తులు సాగు చేస్తున్నారని రాజ్ కుమార్ తెలిపారు. గ్రామవ్యవసా య సహాయకులు కుసుమ, రైతులు పాల్గొన్నారు.



వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

వెంకటాచలం : ప్రతి ఒక్కరు చదువుతోపాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకుని ముందుకు సాగాలని విక్రమ సింహపురి యూనివర్శిటీ విసి డాక్టర్ సారంగం విజయభాస్కరరావు సూచించారు. విఎస్‌యులో బుధవారం జిల్లా సెట్నెల్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ పై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెట్నెల్ ఇంచార్జ్ విఈవొ వై వెంకటయ్య, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రవి సురేష్ బాబు వాసిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమారెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

గ్రామసభలను విజయవంతం చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - లింగసముద్రం : ఈనెల 23న మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభలు నిర్వహించాలని ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు కోరారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి గ్రామంలో అవసరమైన పనులను గుర్తించాలన్నారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అందచేసే ఎలాంటి సహాయమైన తమకు ఆనందాన్ని కలుగజేస్తుందని, యూనిఫారంలు అందచేయడం, వారికి విద్యా సామగ్రిని అందచేయడం లాంటి కార్యక్రమాలతో విద్యా సహాయం అందిస్తున్నామని నిత్యాన్నదాత, సాంఘిక భారిబలాల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని అప్పారావుపాలెం సమీపంలోని కొట్టాలు ఎస్‌టి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మూడు కిలోమీటర్లు కాలినడకన పాఠశాలకు చేరుకుంటారని, వారికి సహకారం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరడంతో ఆయన స్పందించారు. బుధవారం పాఠశాలకు వెళ్లి అక్కడి ఉపాధ్యాయులకు రూ.45వేలు చెక్కును సంవత్సరం రోజుల పాటు అక్కడికి విద్యార్థులను తీసుకొని ఆటో ఏర్పాటుకు తన సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు పడుతున్న శ్రమ అభినందించదగినదని, అలాంటి వారు కోరిన వెంటనే సహకారం అందించామన్నారు. విద్యార్థులు తమ జీవితాలను అభివృద్ధి పథంలో నడుపుకునేందుకు విద్య ఒక్కటే మార్గమని, మీరు బాగా చదువుకోవాలని వారికి తెలిపారు. ఎపిటిఎఫ్ అధ్యక్షుడు ఎ.సురేంద్రరెడ్డి, ఎంఇఒలు జ్యోతి, చలపతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీలత, తదితరులు విద్యార్థుల కోసం తన సొంత నిధులను అందచేసిన పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంఎల్‌ఎ




ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేటలో లిటిల్ విలేజ్ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ అండ్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కస్టమర్ల అభిమానం చూరగొనాలని రెస్టారెంట్ యాజమాన్యానికి తెలియజేశారు. బోగోలు మండలం సుందరిని కాలనీలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో జరుగుతున్న శిల ప్రతిష్ఠకు సంబంధించిన పనులను పరిశీలించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. నాగులవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కాంట్ర రఘురామ నాయుడు తల్లి కాంట్ర రాఘమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్, సీనియర్ నాయకులు తిరుమలేష్, చిలకపాటి వెంకటేశ్వర్లు, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి లక్కాకుల మాధవరావు, కుందుర్తి ప్రసాద్, ఖాన్, అమర్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీధర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.5వేలు అందజేత



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్ జండాల కాలనీలో నివాసం ఉంటున్న వెంకట శేషయ్య (43) బుధవారం అనారోగ్యం కారణంగా మరణించడంతో సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు వెంటనే స్పందించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా మరణించిన భార్య అంకమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వెంకట శేషయ్య గతకొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో ఇంటికే పరిమితం కావడం జరిగిందని తెలిపారు. వారి కుమార్తెను సంయుక్త సేవాసంస్థ ద్వారా కావలి ఆంధ్రకేసరి మెడికల్ అధినేత ఎస్.నిరీక్ కుమార్ - నిఖిల సహకారంతో చదివిస్తూ సంరక్షణ అందిస్తూ ఉన్నామని తెలిపారు. గత రెండు నెలలుగా వెంకట శేషయ్య ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మంచానికే పరిమితమైనమరణించారని తెలిపారు. వీరి కుటుంబ పరిస్థితి తెలియ జేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన వేలూరు జయచంద్ర నాయుడుకి సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.



ఎంఇఒకు వెల్ఫేర్ అసిస్టెంట్లు వినతి

ప్రజాశక్తి -వరికుంటపాడు

పాఠశాలలో బాత్రూం ఫొటోలు తీసే బాధ్యత నుంచి మినహాయింపు కోరుతూ మంగళవారం మండల విద్యాశాఖ అధికారి షాహుద్దీన్‌కు సంక్షేమ విద్య సహాయకుల సంఘం తరుపున వినతిపత్రం అందజేశారు. తాము వెల్ఫేర్ అసిస్టెంట్‌లుగా తమ విధులు నిర్వహిస్తూ మళ్లీ పాఠశాలలో విధులు నిర్వహించడం కష్టతరంగా ఉందని తెలియజేశారు.

నిందితుడు అరెస్ట్



ప్రజాశక్తి -వరికుంటపాడు : మండలంలో ఇటీవల జరిగిన దొంగతనాలకు సంబంధించి ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం రామగోపాలపురం గ్రామానికి చెందిన రాగిపిండి మహేంద్రారెడ్డిని అరెస్ట్ చేసి ఉదయగిరి కోర్టులో హాజరు పరిసినట్లు ఎస్‌ఐ తిరపతయ్య తెలిపారు. నిందితుడి వద్ద 6 మొబైల్స్, 10స్కానర్లు, రూ.5వేల నగదుతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సంగం : స్థానిక ఎస్‌టి కాలనీలో ఎరుకల సేవాసంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.శివ ఎరుకల సేవాసంఘం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎరుకల కులస్తులతో సమావేశం నిర్వహించి, అనంతరం మండల ఎరుకుల సేవా సంఘం అధ్యక్షులుగా నక్కా సీనయ్యను ఎన్నుకున్నారు. కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివ మాట్లాడుతూ జిల్లాలో ఎరుకుల కులస్తుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎరుకుల కులస్తులలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎరుకల సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కట్టా రమణయ్య, చైర్మన్ కట్టా రామారావు, జిల్లా కార్యదర్శి బండి బుజ్జయ్య, నాగరాజు, యువజన విభాగం సెక్రటరీ కట్టా నాగేష్ పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి టోల్ ప్లాజా వద్ద బుధవారం మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ రాములు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల వద్ద సరైన పత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు సీటు బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి



పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

దుత్తలూరు మండల పరిధిలోని నందిపాడు సెంటర్లో ప్రజలకు అందుబాటులో ఇండియన్ పెట్రోల్ బంకును బుధవారం టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్, కాకర్ల వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టమర్లకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగాను పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారని అందులో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఇండియన్ పెట్రోల్ బంకును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వారిని శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ పోలీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, మాజీ ఎంపిపి రవీంద్రబాబు, మాజీ మండల కన్వీనర్ ఉండేల గురవారెడ్డి, మాజీ సర్పంచ్ హజరత్ యాదవ్, ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న, పెట్రోల్ బంక్ అధినేత నరసింహ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు

కోల్‌కతాలోని ఆర్‌జికర్ మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ దారుణ హత్యకు నిరసనగా ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేసిన అనంతరం విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిన వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. మహిళలకు సరైన భద్రత ప్రమాణాలు లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, డ్యూటీలో ఉన్న మహిళా వైద్యులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అత్యాచార నింధుతులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు ఇలాగే కొనసాగితే ప్రశాంత వాతావరణంలో పనిచేయడం కష్టమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు కామాక్షమ్మ, భారతి, నారాయణమ్మ, రమణమ్మ, సభ్యులు మున్ని బీబీజాన్ పాల్గొన్నారు.



కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : కోల్‌కతా డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను ఉరితీయాలని కోరుతూ కోవూరు మండల జర్నలిస్టు మిత్రులు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గాంధీ బొమ్మ విగ్రహం నుంచి బజాజ్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బజార్ సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి జర్నలిస్టుల మానవహారం ద్వారా బాధితురాలికి తమ అశ్రునివాళులర్పించారు. రాజకీయాలు మానుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అత్యాచారానికి పాల్పడి హత్యచేసిన నిందితులను ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : కలకత్తాలో డాక్టర్‌పై జరిగిన అత్యాచారానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం బోగోలు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బోగోలు బజారు సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ ఇన్నర్ విల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఇన్నర్ విల్ సిస్టర్స్, బోగోలులోని మహిళలు పాల్గొని నిరసన ప్రదర్శనను చేశారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ ఎస్.కె.రబీనా మాట్లాడుతూ నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఇలాంటి అత్యాచారాలు చేసిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, దేశంలో మహిళల భద్రత గురించి ఆందోళనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు సన్నమ్మ, బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు లక్ష్మీ, ఆర్గనైజేషన్ సభ్యురాలు షాహినా, అంగన్ వాడీ టీచర్ సుప్రజా, రవి, జై భీమ్ మైనార్టీ నాయకులు జహీర్, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనులపై గ్రామసభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 23న మండల పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి గ్రామసభలను నిర్వహించాలని మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామసభలకు సంబంధించిన ఒక్కొక్క పంచాయతీకి ఒక మండలస్థాయి అధికారిని నోడల్ అధికారిగా ఏర్పాటు చేశామని, ఈ గ్రామసభలలో చర్చించాల్సిన అంశాలపై అవగాహన కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కల్పించబడిన హక్కులు, 2024-25 సంవత్సరానికి సంబంధించి పనుల ఎంపిక, ప్రస్తుతం గ్రామాల్లో చేస్తున్న పనుల వివరాలు, గ్రామ ప్రజలకు సామాజిక తనిఖీ ఉద్దేశం, ప్రాధాన్యత గురించి వివరించాల్సి ఉందన్నారు. గ్రామసభలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ప్రజలకు సమాచారం ఇవ్వాలన్నారు.

డిఎస్‌పిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్‌పిని బుధవారం ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రల పరిరక్షణకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఆయనవెంట జనసేన నాయకులు జెపి ప్రసాద్, డబ్బుగొట్టు నాగరాజు, దాడి భాను, కార్యకర్తలు పాటి రాఘవేంద్ర, మధుకిరణ్, కరిముల్లా తదితరులున్నారు.

గ్రామాల్లో దండోరా వేయించాలి

ప్రజాశక్తి-కావలి



వినతిపత్రం అందజేస్తున్న తాళ్లూరు మాల్యాద్రి

23వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు కోసం గ్రామ సభలు జరుపుతున్నందున గ్రామాల్లో దండోరా వేయించాలని, రైతులకు, వ్యవసాయ కార్మికులకు, ప్రజలకు తెలియజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి ఎంపిడిఒను కోరారు. ఈ మేరకు కావలి ఎంపిడిఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి పథకం కింద ఏయే పనులు చేపట్ట వచ్చో, సభల ద్వారా నిర్ణయిస్తే, ఆయా పనులను గుర్తించి, వాటికి అర్జీలు స్వీకరించి, సదరు పనులను ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘంగా కోరుతున్నామన్నారు. గ్రామాలలో మురుగు నీరుపోయే విధంగా, శ్మశానాలకు రోడ్లు, సాగునీటి పారుదల కాలువలు, పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో మెరక చేయించడం, వంటి పనులు చేపట్టాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

జంక్‌ఫుడ్‌తో అనర్థాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలంలోని పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక సభ్యులు ఆంగ్ల ఉపాధ్యాయులు రావిళ్ల నాగార్జున మాట్లాడుతూ కూల్‌డ్రింక్ ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి దానిలో పురుగుమందులు, యాసిడ్ లాంటివి కలుపుతారని, వీటిని తాగడం వల్ల మన శరీరంలోని అవయవాలు దెబ్బ తింటాయని, మన ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందన్నారు. జంక్‌ఫుడ్ తినడం వల్ల దానిలోని ప్లాస్టిక్ వంటి వ్యర్థ పదార్థాలు ప్రేగులలో చేరి జీర్ణ కోశ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి బదులు సహజంగా దొరికే మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి బొండం, తాజాపండ్లు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చలపతి, శ్రీహరి, జలీల్ సుల్తాన్, చిన్న రామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

1న తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కావలి



గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురై, ఎంతోమంది ప్రాణాలను బలిగొన్న తుమ్మలపెంట రోడ్డుకు సెప్టెంబర్ 1న శంకుస్థాపన కలిగించబోతున్నామని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం సెల్ఫీ పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన తుమ్మలపెంట రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామని, 4 నెలల వ్యవధిలో రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు శంకుస్థాపన సమయంలో కావలి నుండి తుమ్మలపెంట వరకు 3వేల మందితో పాదయాత్ర చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలు ఈ పాదయాత్రలో వారి గ్రామం వద్దకు వచ్చినపుడు కలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.

గ్రామసభలు విజయవంతం చేయండి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి జరిగే గ్రామసభలపై సమీక్ష సమావేశం ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆగస్టు 23 తేదీ జరిగే గ్రామసభలకు గ్రామంలో ఉండే ఉపాధి కూలీలు రైతులు ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా పాల్గొనే విధంగా ప్రణాళికలు తయారు చేయవలసిందిగా కోరామన్నారు. గ్రామ అభివృద్ధికి కావాల్సిన పనుల జాబితాను తయారుచేసి గ్రామసభ తీర్మానం ద్వారా ఉన్నతాధికారులకు పంపించాలని తెలిపారు. ఎపిఒ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామసభల విధివిధానాలను గురించి అధికారులకు తెలియజేశారు. తహశీల్దారు సురేష్‌బాబు మాట్లాడుతూ గ్రామ సభలు పటిష్ఠంగా నిర్వహించాలని అందరిని కోరారు. సమావేశం అనంతరం అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-సంగం

సంగం బస్టాండ్ సెంటర్‌లో జిల్లా రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్టు రేణుకారెడ్డి ఆధ్వర్యంలో రైతులు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనం రామనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు సోమశిలను సందర్శించి అప్రాన్ మరమ్మతులకు నిధులు కేటాయించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం అభినందనియమన్నారు. రైతు బాంధవులు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రైతులు గోతం వెంకటేశ్వర్లు, ముడి భీమేశ్వర రెడ్డి, శ్రీనివాస చౌదరి, అల్లూరు శ్రీధర్ రెడ్డి, గుమ్మలపాటి మస్తానయ్య, కోటేశ్వర రావు, తదితర రైతులు పాల్గొన్నారు.

కండలేరుకు నీరు విడుదల

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల ప్రాజెక్టు నుంచి కండలేరు జలాశయానికి బుధవారం ప్రాజెక్టు ఎస్‌ఇ వెంకటరమణారెడ్డి నీటిని విడుదల చేశారు. తొలుత గేట్లకు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమశిల జలాశయం నుంచి కండలేరుకు తాగునీటి అవసరాల కోసం 2వేల క్యూసెక్కుల నీటిని విధులు చేశామన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి జలాశయానికి 11వేల క్యూసెక్కులపైగా నీరు వచ్చి చేరుతున్నట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం జలాశయంలో 26 టిఎంసిల నీటి నిల్వ ఉందన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదను బట్టి నీటి విడుదల పెంచుతామన్నారు. రెండు రిజర్వాయర్లు నీటి నిల్వ పూర్తిస్థాయికి వస్తే ఐఏబి సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేపడతామన్నారు. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొమ్మిరెడ్డి దశరథ రామిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర ప్రసాద్, జెఇలు రామ్మోహన్ రెడ్డి, నిఖిల్, ప్రాజెక్ట్ సిబ్బంది కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-అనంతసాగరం

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కె.వీర వసంతరావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఎల్‌ఒలతో ఓటుహక్కు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. చేర్పులు, మార్పులపై పలు విషయాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆరోగ్య సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-కావలి



బాలికలు వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు పాటించి, వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవించాలని వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యఅధికారి డాక్టర్ రమ్య తెలిపారు. ముసునూరు ఎపి గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణంలో బుధవారం “బాలిక ఆరోగ్యం” పై అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ రమ్య మాట్లాడుతూ సీసనల్ వ్యాధులపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఉంటూ విద్యను అభ్యసించాలని కోరారు. అతిథి లోక్అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు పాటించి, పౌష్టిక ఆహారం భుజించి వ్యాధులుకు దూరంగా ఉండాలని కోరారు. తదనంతరం డాక్టర్ రమ్య బాలికలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ జి.సుజాత అధ్యక్షతన ఆరోగ్య సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయినులు, బాలికలు పాల్గొన్నారు.

ఎస్.సి. వర్గీకరణ ఆపాలని నిరసనలు

ప్రజాశక్తి-కావలి



ఇటీవల సుప్రీమ్ కోర్టు ఎస్.సి. వర్గీకరణపై ఇచ్చిన తీర్పు ఎస్.సి. కులస్థుల మధ్య చీలికలు తెస్తుందని, ఇది చాల అక్రమమని, తక్షణం ఆపాలని మాలమహానాడులోని ఒక వర్గమైన మాలసైనికులు ఆర్.డి.ఒ.ను కోరారు. బుధవారం భారత్ బంద్ సందర్భంగా మాలసైనికులు ఆర్‌డిఒ కార్యాలయ పరిపాలనాధికారి ఆర్.సూర్య నారాయణ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్.సి. వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మళ్లీ సమీక్ష చేసి, ఎస్.సి. కులస్థుల మధ్య ఐక్యతను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాలసైనికులు ఎం.ఉదయ్ భాస్కర్, ఎ.రమణ, కె.సింహాద్రి, కె.వెంకటేశ్వర్లు, ఎన్.సాయి చందు, ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కోవూరు : రాష్ట్ర మాలమహానాడు వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ స్వర్ణ వెంకయ్య ఆదేశానుసారం కోవూరు బజారు కూడలిలో మాలమహానాడు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆధ్యక్షులు బల్లి వెంకయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణపై ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని ఈ తీర్పును మాలమహానాడు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాబోయే రోజులలో అసలు రిజర్వేషన్ లేకుండా చేయడమే వారి అజెండా అని వారు తెలుసుకోవడం లేదన్నారు. త్వరలో మాలమహానాడు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. మండల అధ్యక్షులు సోనగిరి జగన్, జిల్లా యువత అధ్యక్షులు బల్లి శరత్‌కుమార్, మహిళా నాయకులు పుట్ట పద్మమ్మ మాల, జెఎసి నాయకులు నావురు బుజ్జయ్య, కొండమూరి దాస్.ఎల్లు శ్రీనివాసులు, గాలి రాజా, తురకా గోపినాథ్, స్వర్ణ తులసి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE I ADDL.PRINCIPAL JUDGE, FAMILY COURT, AT.CHENNAI
M.C.No. 248 / 2024

E.Alemelammal ... Petitioner
-vs-
Pidathala Madhava Rao,
S/o **Pidathala Sriramulu,** SC. Colony, Gudluru Gramam, Gudluru Mandalam, Nellore District, Andhra Pradesh-523281.
... Respondent

Notice

The above case filed by the petitioner against you for maintenance before the Hon'ble 1 Addl. Principal Judge, Family court, at chennai. the above Hon'ble court was pleased to pass on order directing the petitioner to take notice by way of substituted service through daily news paper publication and posted the case on **06-09-2024** for you appearance and that you hereby calling upon to appear on that day at **10.30 am** before the hon'ble court and make your objection either in person or through your counsel. if you fail to appear on that day above matter will be decided exparty.

\\ order by court \\
E.Alemelammal
Petitoner

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute Claim Petition No. 6 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Trendset Towers, Ramalingapuram, Main Road, Nellore-1 Branch, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person.
... Disputant.
Versus
1. Mr. **Bitragunta Hari Prasad** and Others ... Opponents

Notice

To,
Opp-1. Mr. **Bitragunta Hari Prasad,** S/o **B.Venkata Krishna Reddy,** Occ: House Rents and loans Business in Kukatpally in Hyderabad, R/o D.No. 27/2/808, AC Nagar, 6th Town PS, Stone House Peta, Nellore Dist-524004.
Opp-3. Mr. **Mumuduru Kiran Kumar,** S/o **M.Ramanaiah,** Occ: Prop. Sree Chakra Facility Management Services, Hyderabad, R/o MGB# 1-228, Phase-9, Near Bachapan School, Kukatapally, Hyderabad, Telangana-500072.
Opp-4. Mr. **Bitragunta Saran Kishore,** S/o **B.Venkata Krishna Reddy,** Occ: Solar Power Contract Partnership, Ac Nagar, Nellore, R/o D.No.27/2/808, AC Nagar, 6th Town Police Station, Ac Nagar, Stone House Peta, Nellore-524004.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే30-08-2024దికి** వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు
అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute Claim Petition No. 50 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Trendset Towers, Ramalingapuram, Main Road, Nellore-1 Branch, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person.
... Disputant.
Versus
1. Mr. **Vellampalli Hemanth Kumar** and Others ... Opponents

Notice

To,
Opp-2. Mr. **Krishtam Prasad,**
S/o **Masthanaiah,** Occ: Prop: Parle Traders, R/o. D.No.203-197 Ne, 4th line, Mansoor Nagar, Nellore Dist-524001.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే30-08-2024దికి** వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు
అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute Claim Petition No. 49 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person.
... Disputant.
Versus
1. Mrs. **Chimakurthi Srinivasulu Reddy** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. Mrs. **Chimakurthi Srinivasulu,** S/o **Rami Reddy,** Occ: Business, R/o Vengala Reddy Nagar, near Radha Krishna Swimming Full 2nd Navalakula Garden, Nellore City, SPSR Nellore Dt.
Opp-2. Mr. **Bomma Venkata Sathish Reddy,** S/o **Prabhakar Reddy,** Occ:- Senior Accountant, Department of Posts, R/o Panchayathi Street, Mypadu Village, Indukuru Peta Mandal, SPSR Nellore Dt.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే30-08-2024దికి** వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు
అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute Claim Petition No. 144 of 2021

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person.
... Disputant.
Versus
1. Mr. **Shaik Mohammed** and Others ... Opponents.

Notice

To,
Opp-2. Mr. **Shaik Shakeer,** S/o **Masthan Saneb,** Occ: Business, R/o D.No.B-12-341, Bombay Road, Chalivendra, Buchireddypalem, SPSR Nellore Dt.
Opp-5. Mr. **Mane Mallaiah,** S/o **Lachaiah,** Occ: Peon Messenger The Kovur Co-Operative Sugar Factory Ltd. Nellore, R/o D.No.28-9-1514, Ambedkar Colony Near Polytechnic College Venkateswara Puram Nellore, SPSR Nellore Dt.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే30-08-2024దికి** వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు
అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute Claim Petition No. 6 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Trendset Towers, Ramalingapuram, Main Road, Nellore-1 Branch, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person.
... Disputant.
Versus
1. Mr. **Bitragunta Hari Prasad** and Others ... Opponents

Notice

To,
Opp-1. Mr. **Bitragunta Hari Prasad,** S/o **B.Venkata Krishna Reddy,** Occ: House Rents and loans Business in Kukatpally in Hyderabad, R/o D.No. 27/2/808, AC Nagar, 6th Town PS, Stone House Peta, Nellore Dist-524004.
Opp-3. Mr. **Mumuduru Kiran Kumar,** S/o **M.Ramanaiah,** Occ: Prop. Sree Chakra Facility Management Services, Hyderabad, R/o MGB# 1-228, Phase-9, Near Bachapan School, Kukatapally, Hyderabad, Telangana-500072.
Opp-4. Mr. **Bitragunta Saran Kishore,** S/o **B.Venkata Krishna Reddy,** Occ: Solar Power Contract Partnership, Ac Nagar, Nellore, R/o D.No.27/2/808, AC Nagar, 6th Town Police Station, Ac Nagar, Stone House Peta, Nellore-524004.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే30-08-2024దికి** వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు
అడ్వకేట్, నెల్లూరు.